ఎన్నికల్లో నిఘా బృందాల పాత్ర కీలకం

ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, ఎంసీసీ బృందాల శిక్షణలో కలెక్టర్

మామిళ్లగూడెం, మార్చి 18: జిల్లాలో స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో నిఘా బృందాల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణపై ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, ఎంసీసీ బృందాలకు నూతన కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో నిఘా బృందాలు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. జిల్లాలో 15 ఎస్ఎస్టీ, 12 ఎఫ్ఎస్టీ, 27 ఎంసీసీ బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన మొదటి 24 గంటల్లో ప్రభుత్వ కార్యాలయాలు, ఆవరణల్లో, 48 గంటల్లో ప్రభుత్వ స్థలాల్లో, 72 గంటల్లో ప్రైవేటు స్థలాల్లో రాజకీయ నాయకుల, పార్టీల హోర్డింగులు, ఫ్లెక్సీ, ఫొటోలను తొలగించాలని సూచించారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగు వేయాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఉండాలని, ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సమాచార సేకరణ చేయాలని, ప్రజల్లో సీ-విజిల్ యాప్‌పై అవగాహన కలిగే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎస్ఎస్టీల పనితీరు క్రియాశీలకంగా ఉండాలని, రిజల్ట్ ఓరియంటెడ్‌గా పనిచేయాలని సూచించారు. అన్ని రాజకీయ పక్షాలకు, అభ్యర్థులకు సమాన అవకాశాలు కల్పించాలన్నారు. ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ పద్ధతిలో అనుమతులు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి కే.శ్రీరామ్.. ఎన్నికల విధుల బృందాలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సత్యప్రసాద్, మధుసూదన్‌నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్‌సింగ్, యువరాజ్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మట్టూరి రాజేష్**, S/o : **కృష్ణయ్య, వయస్సు :** 32 సం॥లు, **వృత్తి :** వ్యవసాయం, **నివాసం** : ఇ.నెం. 12-45, లింగాల గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కల్లూరు సబ్ రిజిష్టార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, కల్లూరు రెవిన్యూ మండల పరిధిలోని, లింగాల గ్రామ పంచాయితీ ఏరియాలోని, యర్రబోయినపల్లి రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 1218/అ దాఖలా య॥ 0-41 సెంట్లు ల మింజమలె విస్తీర్ణము : 619.5 చ॥గ॥ స్థలము లేదా 520.38 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 2233/2019** గల స్థిరాస్తికి సరిహద్దులు : **తూర్పు :** నా స్వంత భూమి, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : వాకదాని కృష్ణయ్య గారి భూమి, **దక్షిణం** : రాచబంటి కృష్ణయ్య గారి భూమి.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

పోలింగ్ కేంద్రాల పరిశీలన

తిరుమలాయపాలెం, మార్చి 18: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని హస్నాబాద్, బచ్చోడు, పిండిప్రోలులో పోలింగ్ కేంద్రాలను సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ తనిఖీ చేశారు. అనంతరం సుబ్లేడు క్రాస్‌రోడ్ వద్ద వాహనాల తనిఖీ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించి డబ్బు, మద్యం అక్రమ రవాణాను నియంత్రించాలని పోలీసులను ఆదేశించారు. వాహనాల తనిఖీ రిజిస్టర్ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు రామకృష్ణ, ఆర్ఐ వీనయ్య పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బుర్ర తిరుపతమ్మ**, W/o : **సాంబయ్య, వయస్సు:** 49 సం॥లు, **నివాసం:** కేశవాపురం, ఎర్రుపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిష్టారు వారికి చెందిన మధిర సబ్ రిజిష్టారు వారి అధికార ప్రాంతములో ఖమ్మం జిల్లా పరిషత్ ఎర్రుపాలెం మండల పరిషత్ ఎర్రుపాలెం గ్రామ పంచాయితీ ఏరియాలోని ఇ.నెం.4-41గా గల ఎ.సి.సి. ఇంటి యుక్తముగా నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 483లు అందుగల కరెంటు మీటరు, నీటిపంపు యుక్తముగా గల మొత్తం స్థల విస్తీర్ణం చ॥గ॥ 227.50 లు, **డాక్యుమెంట్ నెం. 532/2024** గల స్థిరాస్తికి సరిహద్దులు : **తూర్పు :** గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణం** : గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర :** వేములబల్లి సైదమ్మ గారి ఇల్లు & స్థలము, **ఉత్తరం** : గ్రామ పంచాయితీ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **భూక్యా భద్రి**, W/o : **లక్ష్మణ్, వయస్సు :** 37 సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** మల్లూర్ తండ గ్రామం, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిష్టారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిష్టారు వారి ఆఫీసు పరిధిలోని తల్లాడ మండలం, రంగబంజర గ్రామ పంచాయితీ, నూతనకల్ గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 113/1/42/అ దాఖలా య.0-05 కుంటల మింజమలె విస్తీర్ణం : 242-00 చ॥గ॥లకు సమానమగు 203.28 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 3595/2017** గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు :** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : నా స్వంత స్థలము (అమ్మినవారు), **ఉత్తరం** : యన్.యస్.పి. కాలువ, **దక్షిణం** : ఖమ్మం టు సత్తుపల్లి స్టేట్ హైవే రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బండి సంధ్యారాణి**, W/o : **బండి సత్యనారాయణ, వయస్సు :** 40 సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. 4-74, గౌరిగూడెం గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిష్టారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిష్టార్ వారి పరిధిలో, సత్తుపల్లి మునిసిపాలిటీ, సత్తుపల్లి గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా తుమ్మూరు రామారావు రోడ్‌లో ఉన్న నివేశన స్థల సర్వే నెం. 148/ఉ మింజమలె 202చ॥గ॥ల స్థలమునకు సరియగు 168.89 చ॥మీ॥ల నివేశన స్థలం మరియు అందు నిర్మించియున్న 4-165వ నెంబరుగల ఆర్.సీ.సీ. బిల్డింగ్ 624 చ॥అ॥, లెట్రిన్, బాత్‌రూమ్ 70 చ॥అ॥, మంచినీటి పంపు, బోరు, కరెంట్ సర్వీస్ కనెక్షన్ నెంబర్లు 34201-05735, 34201-07836, నాలుగు వైపులా ప్రహరి గోడ యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 77/2022** గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు :** ఇతరుల స్థలం, ఆస్తి కొలత : 19.6 + 8.6 = 28 అడుగులు, **దక్షిణం** : మున్సిపాలిటీ రోడ్, ఆస్తి కొలత : 78 అడుగులు, **పడమర** : మున్సిపాలిటీ రోడ్డు (తుమ్మూరు రామారావు రోడ్) ఆస్తి కొలత : 19 అడుగులు, **ఉత్తరం** : తల్లపురెడ్డి వెంకటరెడ్డి గారి ఇల్లు, ఆస్తి కొలత : 77 అడుగులు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా

మా క్లయింట్ అయిన Repco Home Finance Limited, Khammam Branch Manager, Khammam. rep by its Branch Manager గారి సూచనల మేరకు తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్ బ్యాంక్ వద్దకు వద్దకు Shaik Farzana W/o. Pullarao, R/o. గొల్లపూడి గ్రామం, వైరా మండలం, ఖమ్మం గారు. Housing Loan రుణము పొందుటకూ క్రింద సూచించిన షెడ్యూలు స్థిరాస్తిని తనఖా చేయుటకు సంసిద్ధతను వ్యక్తం చేసినారు. సదరు Shaik Farzana గారు అట్టి స్థిరాస్తిని Sk. Sondumiya S/o. Janimiya, R/o. మంగళగూడెం గ్రామం, ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లా వద్ద కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొనినారని తెలియజేసినారు. కావున నా క్లయింట్ బ్యాంక్ క్రింద స్థిరాస్తిని తనఖా చేసికొని రుణమును మంజూరు చేయుటకు సిద్ధముగా యున్నారు. కావున క్రింద సూచించిన షెడ్యూల్ ఆస్తిపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ దిగువ సూచించిన అడ్రసుకు ఏడు (7) రోజులలో లిఖిత పూర్వకముగా తెలియజేయగలరు. లేని యెడల ఎవరికీ ఎట్టి అభ్యంతరములు లేవని తలచి నా క్లయింట్ దిగువ స్థిరాస్తిని తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకొనగలరు. ఆ తర్వాత వచ్చు అభ్యంతర రములు ఆక్షేపణలు చెల్లనేరవు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలం, వెలుగుమట్ల గ్రామ సర్వే నెం. 546/ఉ, నందున్న ప్లాటు నెం. 19, విస్తీర్ణము :110.00 చ॥గ॥ స్థిరాస్తికు హద్దులు : **తూర్పు** : ప్లాటు నెం.27, **పడమర** : 30 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం. 18, **దక్షిణం** : ప్లాటు నెం.20.

ఇట్లు :**చిన్నాల శ్రీనివాసరావు**
అడ్వకేట్ & నోటరీ,ఖమ్మం,
Cell : **9652112122, 9440654627**

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ముదిగొండ: ఎస్సైకి సూచనలిస్తున్న సీపీ సునీల్‌దత్

వైరా రూరల్: నెమలి చెక్‌పోస్ట్‌ను పరిశీలిస్తున్న ఏసీపీ రెహమాన్, సీఐ సాగర్

సరిహద్దుల్లో పటిష్ట నిఘా

ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

ముదిగొండ, మార్చి 18 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అంతరాష్ట్ర సరిహద్దుల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ తెలిపారు. సోమవారం ముదిగొండ మండలం వల్లభి శివారులో ఏర్పాటుచేసిన చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ జిల్లాలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోకి ప్రవేశించే అన్ని రోడ్డు మార్గాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు వివరించారు. సరైన ఆధారాలు చూపని నగదు, నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టీ, 15 ఎస్ఎస్టీ, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్‌పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24 గంటలూ నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు. తనిఖీల సమయంలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

నెమలి సరిహద్దులో చెక్‌పోస్ట్..

వైరారూరల్, మార్చి 18: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని దాచాపురం గ్రామం ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా నెమలి గ్రామం సరిహద్దులో పోలీస్ చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. చెక్‌పోస్ట్ వద్ద వైరా ఏసీపీ రెహమాన్, సీఐ సాగర్, పోలీస్ సిబ్బంది సోమవారం తనిఖీలు చేపట్టారు. నిబంధనలను ఉల్లంఘించి నగదు, మద్యం సరఫరా చేస్తే నిబంధన మేరకు సీజ్ చేస్తామని హెచ్చరించారు.

సత్తుపల్లి: కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

సత్తుపల్లిలో పోలీసుల కవాతు..

సత్తుపల్లి, మార్చి 18: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు వేసేందుకు మేమున్నామంటూ సీఐ కిరణ్ ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు, సీఆర్‌పీఎఫ్ జవాన్లు పట్టణంలో కవాతు నిర్వహించారు. సీఐ కిరణ్ మాట్లాడుతూ సీపీ సునీల్‌దత్ ఆదేశాలమేరకు ప్రజల్లో మనోధైర్యం నింపేందుకు ఈ కవాతు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు, ఏఎస్సైలు, పోలీసులు, సీఆర్‌పీఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

నంబరు ప్లేట్లు లేని 50 మంది వాహనదారులకు ఫైన్

వాహనదారుల కౌన్సిలింగ్‌లో ట్రాఫిక్ సీఐ మోహన్‌బాబు

మామిళ్లగూడెం, మార్చి 18: నగరంలో లైసెన్స్, నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ మోహన్‌బాబు హెచ్చరించారు. స్థానిక ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌లో సోమవారం నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఆయన మాట్లాడారు. నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితుల గుర్తింపు వంటి అంశాలపై ఇటీవల తాము ప్రత్యేక డ్రైవ్‌కు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నగరంలో లైసెన్సు లేని వాహనదారులను గుర్తించేందుకు, నంబర్ ప్లేట్, నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపర్ కలిగిన, నంబర్ తుడిపి వేసిన వాహనాలను పట్టుకునేందుకు తనిఖీలు చేపట్టామన్నారు. నిబంధనలు విరుద్ధంగా నడుపుతున్న 50 వాహనాల గుర్తించి సీజ్ చేశామని, జరిమానా విధించామని తెలిపారు. అలాగే, వాహన యజమానితోనే నంబర్ సరి చేయించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపుతున్నట్లు చెప్పారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి, పరిమితికి మించి వాహనంపై వెళ్తున్న వారికి జరిమానాలు విధిస్తున్నామన్నారు. వింత శబ్దాలతో తోటి వాహనదారులను భయపెట్టేలా సైలెన్సర్లను అమరుస్తున్న ఆకతాయిల వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎస్సైలు రవి, వెంకన్న, సాగర్ పాల్గొన్నారు.

వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ సీఐ మోహన్‌బాబు

సెల్‌టవర్ పనులను నిలిపివేయాలి

నిరసన వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు

ఖమ్మం రూరల్, మార్చి 18 : నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న సెల్‌టవర్ పనులను తక్షణం నిలిపివేయాలని టెంపుల్‌సిటీ కాలనీవాసులు ఆదివారం రాత్రి నిరసనకు దిగారు. మండలంలోని పెద్దతండా పరిధి టెంపుల్‌సిటీ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రెసిడెంట్ పీవీఆర్ శర్మ మాట్లాడుతూ జనావాసాల మధ్య, పర్యావరణానికి హాని కలిగించే విధంగా నిర్మాణం చేపడుతున్న సెల్‌టవర్‌ను నిలిపివేయాలన్నారు. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

గురుకుల పాఠశాల తనిఖీ

పాఠశాలను తనిఖీ చేస్తున్న ఆర్‌సీవో అంజలి

మధిర, మార్చి 18: మండలంలోని కృష్ణాపురం సమీపంలో ఉన్న జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను ఖమ్మం ఆర్‌సీవో టీ.అంజలి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విషయం తెలుసుకున్న గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు అక్కడకు చేరుకొని ఆమెకు అనేక విషయాలను వివరించారు. విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని తెలంగాణ గురుకుల పాఠశాల పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి కోట లోకేష్, జిల్లా అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాసరావు ఆర్‌సీవోను కోరారు. కార్యక్రమంలో పొట్టపింజర చట్టిబాబు, కిరణ్, కంభంపాటి రవికుమార్, కనకపుడి రాము, రవీంద్రకుమార్, సుధాకర్, సునిల్ పాల్గొన్నారు.

రాములోరి బ్రహ్మోత్సవం

తిరుమలాయపాలెం, మార్చి 18 : మండల కేంద్రం తిరుమలాయపాలెంలోని రామాలయంలో సోమవారం బ్రహ్మోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. రామాలయం నిర్మించి ఏడాది అయిన సందర్భంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. కోదండ రామాలయం కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకల్లో మొదటిరోజు హోమాలు, పూజలు చేశారు. మంగళవారం సాయంత్రం కోదండరామస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

నిరుపయోగంగా మంచినీటి ట్యాంకు

పెనుబల్లి, మార్చి 18: మండలంలోని కొత్తలంకపల్లి గ్రామంలో హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా పైప్‌లైన్ మరమ్మతులకు గురైంది. కానీ సంవత్సరాలు గడుస్తున్నా ట్యాంకు పైప్‌లైన్ పనులు చేపట్టక పోవడంతో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. సీపీఎం ఆధ్వర్యంలో అనేకసార్లు ఆర్‌డబ్ల్యూఎస్, గ్రిడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అన్నారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

తిరుమలాయపాలెం, మార్చి 18 : బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా మహిళలు పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు ఝాన్సీలక్ష్మి పిలుపునిచ్చారు. బచ్చోడులో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

నామా కుమారుడి రెసెప్షన్‌లో మాజీ మంత్రి అజయ్‌కుమార్

ఎంపీ నామా కుమారుడికి అజయ్ ఆశీర్వాదం

ఖమ్మం, మార్చి 18: ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు కుమారుడు భవ్యతేజ – శేష మనోజ్ఞ జ్యోతి నవ దంపతుల వివాహ రిసెప్షన్ హైదరాబాద్ హెచ్ఐసీసీ కన్వెన్షన్ హాల్లో సోమవారం జరిగింది. ఈ వేడుకకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

వైరా టౌన్, మార్చి 18: రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం పట్ల కమ్మజన సేవా సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక కమ్మ వారి కల్యాణ మండపంలో జరిగిన కమ్మజన సేవా సమితి సమావేశంలో వారు మాట్లాడారు. కమ్మజన సేవా సమితి అధ్యక్షుడు చింతనిప్పు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజుల్లోనే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. కమ్మ సంఘం కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, రాజ్యసభ సభ్యుడు రేణుకాచౌదరికి, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్‌లో 'ప్రగతి' విద్యార్థులకు ర్యాంకులు

విద్యార్థులతో కరస్పాండెంట్ స్వర్ణలత

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 18: ఆలిండియా సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ ఫలితాల్లో నగరంలోని ప్రగతి కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఆలిండియా ర్యాంకులు సాధించారని కరస్పాండెంట్ జీ.స్వర్ణలత తెలిపారు. తమ కోచింగ్ సెంటర్ నుంచి 89 మంది విద్యార్థులు అర్హత సాధించగా.. వారిలో 17 మంది 200కి పైగా మార్కులు సాధించినట్లు వివరించారు. ఉమా దుష్యంత్-264, భార్గవ్-254, లక్ష్మీకాంత్ నాయక్-234, ఆశిక్-232, సహస్ర-227 మార్కులతో రాణించినట్లు వివరించారు. ఆయా విద్యార్థులను ఉపాధ్యాయులను డైరెక్టర్ సురేశ్‌బాబు సోమవారం అభినందించారు.

పోషకాహారం తయారు చేసుకోవాలి

ముదిగొండ, మార్చి 18 : తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు కలిగిన ఆహారం ఇంటివద్దనే తయారు చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో చావా కమలప్రియ సూచించారు. మండల పరిధి గోకినేపల్లి గ్రామంలో సోమవారం జరిగిన పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రతి ఏడాది మార్చిలో 15రోజులు కార్యక్రమం నిర్వహిస్తామని, దీనిలో భాగంగా అండన్‌వాడీ టీచర్లు స్వయంగా ఇంటివద్దనే తయారుచేసిన ఆహార పదార్థాలను ప్రదర్శిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సంధ్యారాణి, హెచ్ఎం కవిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో దున్నపోతు మృతి

తిరుమలాయపాలెం, మార్చి 18 : మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో దళితుల ఆరాధ్యదైవం, సవ్వారి లచ్చమ్మ దేవత దున్నపోతు సోమవారం విద్యుదాఘాతంతో మృతిచెందింది. దళితుల దేవత సవ్వారి లచ్చమ్మ ఉత్సవాల నిర్వహణకు గ్రామానికి చెందిన ఓర వెంకటేశ్వర్లు దున్నపోతును దేవతకు వదిలారు. ఆ దున్నపోతు సోమవారం విద్యుత్‌స్తంభం జీవైర్‌కు తాకడంతో షాక్‌కు గురై మృతిచెందింది. దళితులు దున్నపోతుకు పూజలు నిర్వహించి ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువు సమీపంలో ఖననం చేశారు. విద్యుత్ శాఖాధికారులు పంచనామా జరిపారు.

తండ్రి మృతి బాధలోనే..

టెన్త్ పరీక్షకు హాజరైన విద్యార్థి

పరీక్షాకేంద్రంలో విద్యార్థి మౌళిరాజ్

సత్తుపల్లి రూరల్, మార్చి 18: తండ్రి మృతిచెందిన ఘటన నుంచి తేరుకోక ముందే ఓ విద్